క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అడ్డతీగల : జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్డతీగల, వై.రామవరం , రాజవొమ్మంగి మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్టు రంపచోడవరం ఎలక్ట్రికల్ ఈఈ శ్రీ యూసఫ్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

విత్తనాలను వినియోగించుకోవాలి

కొయ్యూరు: మండలంలోని చీడిపాలెం ఆర్బీకేను మండల వ్యవసాయాధికారి ఉమాదేవి గురువారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. వివిధ విత్తనాల స్టాకు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొంతమంది రైతులు సబ్సిడీపై తీసుకున్న విత్తనాలను బయట మార్కెట్‌లో గాని ఇతరులకు గాని విక్రయించొద్దని చెప్పారు. పంటలు వేసే ముందు మట్టి నమూనాలను విధిగా చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



రాజంపాలెంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ సత్య సులోచన

గంగవరం : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సత్య సులోచన అన్నారు. ఆముదాలబంద పంచాయతీ రాజంపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పాయం రాజమ్మ అధ్యక్షతన గురువారం రెవెన్యూ గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్ సత్యసులోచన, డిప్యూటీ తహసీల్దార్ రాంబాబు, ఆర్ఐ ఫయాజ్ భాషా రెవెన్యూ గ్రామసభల్లో పరిష్కరించే అంశాలను వివరించారు. ఈ గ్రామసభలో 12 అర్జీలు వచ్చినట్లు వీఆర్వో రవికుమార్ తెలిపారు.

పాఠశాలల్లో హెచ్‌బీ పరీక్షలు



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

గంగవరం : తమ పిల్లలు రక్తహీనతకు గురికాకుండా తల్లిదండ్రులు తగినశ్రద్ధ తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఓ.భావన చెప్పారు. స్థానిక లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలపై ఉపాధ్యాయులు తరచూ అవగాహన కల్పించాలని వైద్యాధికారి చెప్పారు. గంగవరం పీహెచ్‌సీ పరిధిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హెచ్‌ఎం జీవితేశ్వరి, హెచ్‌వి విజయలక్ష్మి, సిబ్బంది రత్నం, సుబ్బలక్ష్మి, ప్రియ, మార్తి, రామాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కొత్త చట్టాలపై దేవీపట్నం ఎస్ఐ నాగార్జున గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలు, హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టుల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నాణ్యమైన విద్యను అందించాలని వినతి

పెదబయలు: ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు కిరసాని కిశోర్ కోరారు. ఈ మేరకు ఆయన సంఘం నాయకులతో కలిసి గురువారం ఎంఈవో కృష్ణమూర్తిని కలిపి పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, స్థానిక కేజీబీవీలో వసతి సమస్య పరిష్కరించాలని వినతిలో కోరారు. మాధవ్, బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడికి ఘన నివాళి

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



ఐటీడీఏ కార్యాలయంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్



ముంచంగిపుట్టులో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్ తదితరులు



పాడేరులో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితరులు



సాదేక్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు



రాజేంద్రపాలెంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రమేష్ తదితరులు



రాజవొమ్మంగిలో నివాళులర్పిస్తున్న సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్య తదితరులు



అరకు కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ భరత్‌కుమార్



వై.రామవరంలో అల్లూరి వేడుకలో గ్రామస్తులు



మారేడుమిల్లిలోని వేడుకలో గ్రామస్తులు

సాక్షి,పాడేరు/పాడేరు : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఐటీడీఏ పీవో వి.అభిషేక్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో విప్లవజ్యోతిని రగిలించిన సాయుధ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. గిరిజనుల పక్షాన అల్లూరి చేసిన పోరాటాలు చిరస్మరణీయమన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి స్వాతంత్య్ర సాధనకు నాంది పలికిందన్నారు. ఆయన పోరాటాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. గిరిజనుల కోసం అల్లూరి పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. మన్యం విప్లవ వీరుడు అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. వాడవాడలా అల్లూరి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి ఐటీడీఏ పీవో వి.అభిషేక్, ఏపీవోలు ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు, టీడబ్ల్యూ డీడీ కొండలరావు, టీడబ్ల్యూ ఈఈ రాజు, ఐటీడీఏ ఏవో హేమలత, పీహెచ్‌వో అశోక్, పీఆర్వో రాములు, ఇతర అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

పాడేరులో జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపోలో పనిచేస్తూ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కోచ్ బిల్డర్ కేవీఎస్ఎన్ రాజు, ఔట్‌సోర్సింగ్ వెల్డర్ కె.సంజీవరాజు, శ్రామిక్ నూకరాజు, డ్రైవర్ ఎం.రాజు, హెల్పర్ కె.సైతాన్‌లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. డిప్యూటీ సూపరిండెండెంట్ లోవకృష్ణ, మెకానికల్ ఫోర్‌మేన్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. సీపీఐ నేతలు రాజాబాబు, అమర్, లక్ష్మణ్, శివశంకర్, జి.కె.వీధి,చింతపల్లి, అనంతగిరి ఎంపీపీలు బోయిన కుమారి,కోరాబు అనూషాదేవి, శెట్టి నీలవేణి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

అరకులోయటౌన్: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దార్ సుధాకర్, కాలేజీల ప్రిన్సిపాళ్లు డాక్టర్ భరత్ కుమార్ నాయక్, సీహెచ్.రామకృష్ణ, గిరిజన సంఘం నాయకులు బాలదేవ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. డుంబ్రిగుడలో అల్లూరి జయంతి ఘనంగా జరుపుకున్నారు.

హుకుంపేట: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ రవికుమార్, సీడీపీవో బాలచంద్రమణిదేవి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్, ఎంఈవో కృష్ణమూర్తి, సర్పంచులు త్రినాథ్, నరసింగరావు, గంగాధర్, నాబిన, ఎంపీటీసీ సభ్యులు సుబ్బలక్ష్మి, గణపతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మారావు, ఈవోపీఆర్‌డివో చిన్నాన్న తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన వేడుకలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పండన్న, కూర్మాన్‌రాజు, అబ్బాయిదొర, వేణుబాబు, నీలమ్మ, టీడీపీ నాయకులు కళ్యాణం, నాగబ్బాయి, మత్స్యరాజు తదితరలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, సర్పంచ్ పీటా సింహాచలం, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో లాలం సీతయ్య, సీపీఐ నేతలు సత్యనారాయణ, నూకరాజు, దేముడు, , టీడీపీ నేత సుబ్బారావు, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్,ఏపీవో శ్రీనివాసరావు, ఎంపీడీవో హరికృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కుంజం, వెంకటేశ్వర్లుదొర, వలీ, రామకృష్ణదొర, మంగా తమన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ సత్యసులోచన, ఆర్ఐ జిలానీ, డిటీ రాంబాబు, భద్రరావు, ఏటలు సిద్దేశ్వరరావు, కె.విశ్వనాథ్, , ఎంపీపీ పల్లాల కృష్టారెడ్డి, ఎంఈవో–2 మల్లేశ్వరరావు, హెచ్‌ఎం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో కె.బాపన్నదొర, డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకరరావు, ఎంఈవో కె.తాతబ్బాయి దొర, ఏపీవో సాయిబాబా, ఏపీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: అడ్డతీగలలో జరిగిన వేడుకలో ఎస్ఐ అప్పలరాజు, టీడీపీ నాయకుడు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకలో సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్యలు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్ ఆర్ఐ రామకృష్ణ , కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో జరిగిన వేడుకలో మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ),గిరిజన నాయకులు నారాయణ రావు, అనుదీప్ కుమార్, కుమార్,ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది



గంగవరంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ సత్య సులోచన



అడ్డతీగలలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఎస్ఐ అప్పలరాజు



వీఆర్ పురంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న, తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్



మంపలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు తదితరులు

పీవీటీజీల ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించాలి



కొత్తపల్లిలో పీవీటీజీ ఇళ్ల లబ్ధిదారులు

జి.మాడుగుల: పేద ఆదిమజాతి గిరిజనులకు(పీవీటీజీ) పీఎం జన్‌మన్ పథకం కింద పక్కా ఇల్లు మంజూరు చేశారని, ఎన్నికల కోడ్ ఉండడం వలన నిలుపుదల చేసి ఇప్పటి వరకు పనులు చేపట్టటానికి అధికారులు చర్యలు తీసుకోలేదని పీవీటీజీ సంఘం నాయకులు వంతాల అభి తెలిపారు. జి.మాడుగుల మండలం కొత్తపల్లి గ్రామంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో పీవీటీజీలంతా పాకల్లో నివసించేవారని, వారిని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పక్కా ఇళ్లు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు అర్హులైన పీవీటీజీ తెగలు ఇప్పటి వరకు పునాదులు, లింటల్ లెవెల్ వరకు ఇంటి నిర్మాణ పనులు చేసుకున్నారని, అయితే సార్వత్రిక ఎన్నికల కోడ్ వలన పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో తమ ఇళ్లలు నిర్మాణాల మధ్యలో ఆగిపోవటం వలన ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఆదివాసీలు ఇళ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలని కోరారు.

పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ రేపు



ముంచంగిపుట్టు పశువైద్యాధికారి సౌజన్యదేవి

అనంతగిరి/ముంచంగిపుట్టు/పెదబయలు: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం అనంతగిరి మండలంలోని కాశీపట్నంలో పశువైద్యశాలలోని పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్టు పశువైద్యాధికారి గణేశ్వరరావు గురువారం తెలిపారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంతో పాటు 18 సచివాలయాల పరిధిలో పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ వేస్తున్నట్టు మండల పశువైద్యాధికారి ఎం.సౌజన్యదేవి చెప్పారు. పెంపుడు కుక్కలను తప్పనిసరిగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని సూచించారు. అత్యంత ప్రమాదకరమైన రేబిస్ వ్యాధిని నివారించాలంటే ఈ వ్యాక్సిన్ వేయించాలని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పెదబయలు పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు శనివారం రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నట్టు పశు సంవర్ధక శాఖ ఏడీ రాజ రవికుమార్ తెలిపారు. కుక్కలు పెంచేవారు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు.

అనంతగిరి: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని కాశీపట్నం పశువైద్యశాలలోని పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్టు పశువైద్యాధికారి గణేశ్వరరావు గురువారం తెలిపారు. పెంపుడు కుక్కలను తప్పనిసరిగా ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న ఘటనలను దృష్టిలో పెట్టుకుని, పెంపుడు కుక్కల యాజమానులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి



దోమల మందు పిచికారీని పర్యవేక్షిస్తున్న ఏఎంవో సత్యనారాయణ

కొయ్యూరు: మండలంలోని డౌనూరు పీహెచ్‌సీ చిట్టింపాడు సబ్‌సెంటర్ పరిదిలోని గదబపాలెంలో సహాయ మలేరియా అధికారి (ఏఎంవో)సత్యనారాయణ గురువారం పర్యటించారు. గ్రామంలో చేపడుతున్న దోమల మందు పిచికారీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని గ్రామస్తులకు చెప్పారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వినియోగించాలని సూచించారు. ఇంటా, బయట తప్పనిసరిగా దోమల మందు పిచికారీ చేయించుకోవాలన్నారు. డౌనూరు పీహెచ్‌సీ పరిధిలో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతుండడంతో ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నిల్వ ఆహారం తీసుకొద్దని, కాచిన నీటిని వినియోగించాలని సూచించారు. సిబ్బంది మహేష్ తదితరులున్నారు.

ఎంఈవోకు సన్మానం



ఎంఈవో తమ్మారావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మారేడుమిల్లి: స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఎంఈవో బి.తమ్మారావును ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎస్.అనిల్‌కుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీఓ వీరకిషోర్‌లు పాల్గొన్నారు.ఆదిరెడ్డి, కృష్ణారెడ్డి, ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు



బ్యాంకు మేనేజర్ నారాయణరావును సన్మానిస్తున్న వర్తక సంఘం నాయకులు, బ్యాంక్ సిబ్బంది

చింతపల్లిరూరల్: చింతపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పెనుముల నారాయణరావు గురువారం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక వర్తక సంఘం నాయకులు, బ్యాంకు సిబ్బంది, స్థానికులు ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన వడ్డాది మాడుగులకు బదిలీ అయ్యారు. వర్తక సంఘం అధ్యక్షుడు బేతాళుడు, బాబులు పాల్గొన్నారు.

56 మందికి వైద్య పరీక్షలు



వట్టిగెడ్డలో వైద్య శిబిరంలో సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని వట్టిగెడ్డ గ్రామంలో గురువారం డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 56 మందికి వైద్య పరీక్షలు చేశారు. పక్షవాతం, బీపీ, సుగర్ సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను, ఆరోగ్య సూత్రాలను వైద్యాధికారులు స్థానికులకు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాచి వడబోసిన నీటిని వినియోగించాలని, తప్పని సరిగా దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. 104 డీఈఓ శ్రీనివాస్, సీహెచ్ఓ లక్ష్మణ్, హెచ్వీ రమాబాయి, ఆశ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంతాపం



రమణ మృతదేహానికి నివాళులర్పిస్తున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు : పట్టణంలోని వర్తక సంఘం నేత గొంగమల్లి రమణ మృతికి పాడేరు ఎమ్మెల్యే, మోదకొండమ్మ తల్లీ ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వరరాజు సంతాపం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని విజేత జూనియర్ కళాశాల సమీపంలో రమణ స్వగృహానికి వెళ్లి అతని పార్థివదేహానికి పూలమామలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో మోదకొండమ్మ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు తదితరులున్నారు.

గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేత



కిలగాడలో లబ్ధిదారునికి పత్రాన్ని అందజేస్తున్న హౌసింగ్ ఏఈ కృష్టారావు

ముంచంగిపుట్టు: మండలంలో కిలగాడ పంచాయతీ పీఎం జన్‌మన్ పథకం ద్వారా 128 గృహాలకు మంజూరు పత్రాలు అందజేసినట్టు హౌసింగ్ ఏఈ సీహెచ్.కృష్టారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పీఎం జన్‌మన్ పథకం గృహాల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నామని, ఒక గృహానికి రూ.2.39లక్షల నిధులు మంజూరవుతున్నట్టు తెలిపారు.లబ్ధిదారుల గృహాలను మధ్యలో నిలిపివేయకుండా నిధులు వినియోగించుకోవాలని కోరారు.

రిటైర్డ్ ఎంఈవో మృతికి సంతాపం



డి.వి.వి.సత్యనారాయణ (ఫైల్)

గంగవరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ యువజన విభాగ జిల్లా కార్యదర్శి దిండి నాగమహేష్ తండ్రి రిటైర్డ్ ఎంఈవో దిండి వీరవెంట సత్యనారాయణ (68) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. గంగవరంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. డి.వి.వి. సత్యనారాయణ మాష్టార్ రాజవొమ్మంగి, వై.రామవరం, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గణిత ఉపాధ్యాయులుగా 32 ఏళ్ల విశేష సేవలు అందించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఆయన ఎంఈవోగా కొంతకాలం పనిచేశారు., ఎల్లవరం, రాయపల్లి, హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఈయన భార్య సత్యవతి ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఎంపీపీ పల్లాల కృష్టారెడ్డి, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ వైస్ ఎంపీపీ కనిగిరి రాంబాబు, సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఉప సర్పంచ్‌లు వెంకటేశ్వరరావు, రాంబాబు, ఎంఎంఎస్ అధ్యక్షరాలు పావని, మాజీ కో–ఆప్షన్ సభ్యులు కె.చిన్నారావు, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కె.కృష్ణ, నాయకులు రఘుబాబు, బాబూరావు, చెన్నారెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు భారీగా తరలివచ్చి సత్యనారాయణ పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన మృతికి ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యేలు నాగులపల్లి ధనలక్ష్మి, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బేబీరత్నం, ఏజన్సీ డీఈవో మల్లేశ్వరరావు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ రఘునాథ్, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, నాయకులు ఏడుకొండలు, ప్రభాకర్ తదితరులు సంతాపం తెలిపారు.

ఘనంగా అమ్మవారి పండగ



ఉత్సవాల్లో గ్రామస్తులు

రాజవొమ్మంగి : రాజవొమ్మంగిలో మాలకొండమ్మ తల్లి పండుగను స్థానికులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, అంటువ్యాధులు ప్రబల కుండా తమను ఆదుకోవాలని మాలకొండమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలో భాగంగా తొలుత భక్తులు డప్పువాయిధ్యాల నడుమ, బాణాసంచా వెలిగిస్తు సారెతో అమ్మవారి గుడికి ఊరేగింపుగా తరలివెళ్లారు. గుడి వద్ద భక్తులు అమ్మవారికి వివిధ రకాల పండి వంటలు, నూతన వస్త్రాలను వండి నివేదించారు. గ్రామంలో సందడి నెలకొంది.